# అభ్యర్థుల ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలి

## ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజీబ్ కుమార్‌పాల్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 : అభ్యర్థుల ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజీబ్ కుమార్‌పాల్ అన్నారు. శనివారం ఐడీవోసీ సమావేశ మందిరంలో కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేట వ్యయ ఎంసీఎంసీ, ఆబ్కారీ, ఆదాయపు పన్నుశాఖ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలకుల బృందాలు కచ్చితంగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, ఎంసీఎంసీ నోడల్ అధికారి రుక్మిణి, ఆబ్కారీ నోడల్ అధికారి జానయ్య, ఆదాయపు పన్ను నోడల్ అధికారి సింధు, కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేట నియోజకవర్గాల సహాయ వ్యయ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

### పెయిడ్‌న్యూస్‌పై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

నిరంతర పర్యవేక్షణతో పెయిడ్‌న్యూస్‌ను గుర్తించాలని ఎన్నికల పరిశీలకుడు సంజీబ్‌కుమార్‌పాల్ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఎంసీఎంసీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుర్తించిన పెయిడ్‌న్యూస్‌లపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా అభ్యర్థులకు నోటీసులు జారీ చేయాలన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన ఎన్నికల వ్యయ పరిశీలకుడు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంకను


మాట్లాడుతున్న సంజీబ్ కుమార్‌పాల్

ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజీబ్ కుమార్‌పాల్, అజయ్‌లాల్‌చంద్ శనివారం ఐడీవోసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వ్యయ పరిశీలకులకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాల లెక్కల నమోదుకు సహాయ వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్స్ టీములు, ఎన్నికల నియమావళి అమలుకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్, నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవరావు, సీతారాం నాయక్, దారా ప్రసాద్ పాల్గొన్నారు.

# మరో విడత సీఎం కేసీఆర్ పర్యటన ఖరారు

## 13న అశ్వారావుపేట, పినపాక, భద్రాచలంలో..

## 21న మధిర, వైరాలో సభలు

ఖమ్మం, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): పాలేరు, సత్తుపల్లి, ఇల్లెందులో ఇప్పటికే సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు విజయవంతంగా పూర్తయిన సంగతి తెలిసిందే. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మంలోనూ సభలు జరుగనున్నాయి. కాగా.. సీఎం కేసీఆర్ మరో విడత పర్యటనకు షెడ్యూలు ఖరారైంది. 13న భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట, పినపాక నియోజకవర్గ పరిధిలోని బూర్గంపాడుతో పాటు భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో జరిగే సభలు, అలాగే 21న ఒకేరోజు మధిర, వైరాలో జరుగనున్న సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. ఈ రెండు సభలతో ఉమ్మడి జిల్లా పరిధిలోని పది నియోజకవర్గాల్లో సీఎం పర్యటన పూర్తయినట్లవుతుంది.

# 'పల్లెప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలి'


తోగ్గూడెంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్

పాల్వంచ రూరల్, నవంబర్ 4 : పల్లెప్రకృతి వనాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాలని డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ అన్నారు. మండలంలోని తోగ్గూడెంలో శనివారం ఆయన పర్యటించి పారిశుధ్య పనులు, రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. పల్లెప్రకృతి వనాన్ని సందర్శించి ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా వివిధరకాల మొక్కలను పెంచాలని, ప్రజలకు పల్లెప్రకృతి వనం ప్రాధాన్యతను వివరించాలన్నారు. గ్రామ ప్రారంభంలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారాలను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, నిత్యం జరిగే పారిశుధ్య పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆరే సీఎంగా ఉండాలి

## రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు

రామవరం/ పాల్వంచ, నవంబర్ 4: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆరే మళ్లీ సీఎంగా ఉండాలి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ సింగరేణి ప్రైవేటీకరణను నిలువరించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అందుకే ఆయన ఎప్పుడూ కార్మిక పక్షపాతి నిలుస్తున్నారని అన్నారు. రామవరంలోని టీబీజీకేఎస్ ఏరియా కార్యాలయంలో శనివారం రాత్రి జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్య


మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

క్షత వహించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, జేవీఎస్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ.. ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారను. కాపు కృష్ణ, వీరభద్రం, కుమార్ పాల్గొన్నారు.

### కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు మేలు..

సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. గిరిజనులు, ఆదివాసీలంటే కేసీఆర్‌కు ప్రత్యేక అభిమానమని అన్నారు. పాల్వంచలోని బంజారా భవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో భూక్యా చందు నాయక్, హరిచంద్ర నాయక్, కొర్రా రాములు, అజ్మీరా బాబూనాయక్, శాంతి, హీరాలాల్ పాల్గొన్నారు.

## సీఎం సభకు భారీ బందోబస్తు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 4: సీఎం కేసీఆర్ ఆదివారం కొత్తగూడెంలో రానున్న నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎస్పీ డాక్టర్ వినీత్ సారథ్యంలో ఒక ఏఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 40 మంది సీఐలు, 80 మంది ఎస్ఐలు, సుమారు 1400 సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలకు అంతరాయం ఏర్పడకుండా ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భద్రాచలం నుంచి ఖమ్మం వైపు వెళ్లే వాహనాలను ఇల్లెందు మీదుగా మళ్లించారు. భద్రాచలం నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను పాల్వంచ, మాదారం, అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట మీదుగా మళ్లించారు.

## 'పొంగులేటి'ని నమ్మితే నట్టేటా మునుగుడే : కలకోటి

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 4: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నమ్మితే నట్టేట మునగడమేనని ఆగులేటి యువసైన్యం నాయకుడు కలకోటి రాజు ఆరోపించారు. కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పి ప్రగల్భాలు పలికి తమను వెంట తిప్పుకొన్న పొంగులేటి.. ఇప్పుడు ప్లేట్ ఫిరాయించారని విమర్శించారు. కొత్తగూడెంలోని రామవరంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. నమిళ్ల నరేశ్, రాజ్‌కుమార్, నవీన్, గులాం, వంశీ, గుప్తా సుదీప్, రవీందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

రామవరం/ కొత్తగూడెం అర్బన్, నవంబర్ 4 : కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆదివారం జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని తెలంగాణ పోరాట యోధుడు, ఉద్యమకారుల సంఘం నాయకుడు మోరె భాస్కర్‌రావు, చుంచుపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఉమర్ అన్నారు. శనివారం వేర్వేరు సమావేశాల్లో వారు మాట్లాడారు. వారితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నాయకుడి హత్య

కొత్తగూడెం క్రైం, నవంబర్ 4: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న ఓ బీజేపీ నాయకుడిని హత్య చేశారు. తెలిసిన వివరాల ప్రకారం.. నారాయణ్‌పూర్ జిల్లా కౌషల్‌నగర్‌లో బీజేపీ జిల్లా యూనిట్ ఉపాధ్యక్షుడు రతన్ దూబే స్థానికుల నాయకులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో ఓ మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న రతన్ దూబేను మావోయిస్టులు సాయుధంగా వచ్చి చుట్టుముట్టారు. ఎన్నికలు బహిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ రతన్‌పై మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హత్య చేసి అక్కడి నుంచి ఉడాయించారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బలగాలతో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.

## రెండోరోజు ఏడు నామినేషన్లు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. తొలిరోజు జిల్లాలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా రెండోరోజు ఏడుగురు దాఖలు చేశారు. ఇల్లెందులో కోరం కనకయ్య, భూక్యా మంగీలాల్, కొత్తగూడెంలో ఎర్రా కామేశ్, అవుటుపల్లి రామలింగేశ్వరరావు, అశ్వారావుపేట బీఆర్ఎస్ నుంచి మెచ్చా నాగేశ్వరరావు, భద్రాచలం నుంచి పండ్రా హేమసుందర్, పినపాకలో కాంగ్రెస్ నుంచి పాయం వెంకటేశ్వర్లు నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం ప్రభుత్వ సెలవు కావున నామినేషన్ల స్వీకరణ ఉండదని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు.

## 10న బాలల సైన్స్ కాంగ్రెస్ : డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 4 : ఈ నెల 10వ తేదీన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి శనివారం ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరానికి ప్రత్యేక అంశంగా 'అండర్ స్టాండింగ్ ఎకో సిస్టం ఫర్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్'గా గుర్తించారన్నారు. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఒక్క ప్రాజెక్టు అయినా తప్పనిసరిగా ప్రదర్శించాలని డీఈవో ఆదేశించారు.

## ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించాలి


ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ

పాల్వంచ రూరల్, నవంబర్ 4 : విద్యార్థులు తమ ప్రాంతాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వారికి ఓటు ప్రాధాన్యతను వివరించి అందరూ ఓటుహక్కు వినియోగించేలా చూడాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన కోరారు. మండలంలోని సోములగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించేలా విద్యార్థులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు సుమతి, గోపాలకృష్ణతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**PLOT FOR SALE**



★ఖమ్మం కొత్త కలెక్టరేట్‌కు అతి సమీపంలో వైరా రోడ్డుకు దగ్గరగా 3 రోడ్లు కలిగిన 800 గజాల స్థలం (4x200=800) అమ్మబడును. వివరాలకు సంప్ర|| సెల్ : 95020 77104
KMM

★ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ దగ్గర మెయిన్ రోడ్డుకు 5వ బిట్ కమర్షియల్ ప్లాట్ 400 గజాలు అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర|| సెల్ : 95020 77104
KMM

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**WANTED**

jobs Apply Now!

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.